గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సంజయ్ కుమార్

సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 19/2015

తేదీ: 12.03.2015

మధ్య:

కె.రోజా మరియు ఇంకొకరు ......దరఖాస్తుదారులు

మరియు

పి. శ్రీనివాస రావు ....... ప్రతివాది

గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ సంజయ్ కూమార్

సివిల్ రివిజన్ పిటిషన్ నెం. 19/ 2015

ఉత్తర్వు:

గౌరవనీయ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, వరంగల్, నందలి ఓ.ఎస్.నెంబరు.334/2007లో ప్రతివాదులైన, మరియు సహాయక సాక్ష్యము కొరకు, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, 1872, సెక్షన్ 65 క్రింద వారిచే వేయబడిన ఐ.ఏ.నెం.1601/2014లో జారీయైన తేది.09-12-2014 నాటి ఉత్తర్వు వలన వ్యధితులైన, ప్రతివాదులచే రాజ్యాంగము నందలి ఆర్టికల్ 227 క్రింద ఈ రివిజన్ పిటిషన్

దాఖలు చేయబడినది.

రివిజనులో ఉన్న ఉత్తర్వు ద్వారా, 1872 చట్టంలో, సెక్షన్ 65లో,సహాయక సాక్ష్యం ప్రవేశ పెట్టుటకు, నిర్ధేశించిన షరతులు అనుమతించలేదని నిర్ణయించుచూ, విచారణ కోర్టు ఐ.ఎ.ను కొట్టి వేసినది.

ఈ కోర్టు, తేది.13-01-2015 నాటి ఉత్తర్వుల ద్వారా, దావాలోని అన్ని తదుపరి చర్యలు నిలుపుదలను అనుమతించినది మరియు ఈ ఉత్తర్వు తరువాత కాలను గుణంగా పొడిగించబడినది.

ఈ వ్యాజ్యాలను విచారణకు తీసుకొనబడినప్పుడు దరఖాస్తు దారులు/ప్రతివాదుల ప్రాజ్ఞులు న్యాయవాది శ్రీ.పి.ఆర్.ప్రసాద్ ను ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రశ్నలో ఉన్న అసలు సాక్ష్య పత్రములను పొందుటకు ఆయన కక్షిదారుల తీసుకోనెదరని మరియు వాటిని విచారణ కోర్టులో దాఖలు చేయుదురనియు , మరియు అందువలన, వారి సహాయ సాక్ష్యము గుర్తించటకు, చేపట్టుటకు తన కక్షిదారులకు అవసరం లేదని, పేర్కొనెను.

చెప్పబడిన వాదనను పరిశీలించుచూ, వారు ఆధారపడకోరుచున్న అసలు సాక్ష్య పత్రములను పొందుటకు, మరియు చట్ట ప్రకారం సరియైన దరఖాస్తు వేయుట ద్వారా దావా చర్యలలో వాటిని గుర్తింపు కొరకు దరఖాస్తు దారులు/ప్రతివాదులకు స్వేచ్ఛనిస్తూ, రివిజన్ పిటిషన్ పరిష్కరించబడినది.

ఈ కోర్టు అనుమతించిన మధ్యంతర ఉత్తర్వు తొలగించబడినది పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు, ఏదైనా ఉంటే, కూడా పరిష్కరించబడతాయి.ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వు లేదు.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _
న్యాయమూర్తి సంజయ్ కుమార్

తేది.12-03-2015